విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 09 మార్చి 2025   8 పేజీలు

మహిళల హక్కులే

మానవ హక్కులు

మహిళా పోరాట నేత అక్కినేని వనజ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలమూరులో సమత మహిళాకో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు . ఈ సభకు జై కిసాన్ ప్రెసిడెంట్ భూపతి సుమతి అధ్యక్షత వహించారు ముఖ్య అతిథులుగా ఏపీ మహిళా సమాఖ్య జాతీయ నాయకులు అక్కినేని వనజ, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి దేగ ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కె సత్తిబాబు, సొసైటీ చైర్మన్ గండి పద్మశ్యామ్, రామకృష్ణ దాసు, రవి ఆనంద్ ప్రసంగించారు.

దేశాభివృద్ధికి మహిళలే కీలకం

- భీమవరంలో 600 మంది మహిళలతో ర్యాలీ
- కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, శాసన సభ ఉప సభాపతి రఘురామ కృష్ణం రాజు హాజరు

విశాలాంధ్ర - భీమవరం : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రకాష్ చౌక్ నుండి 600 మంది మహిళలతో ఏర్పాటు చేసిన ర్యాలీని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, ఏపి శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, శాసన మండలి సభ్యులు బొర్రా గోపీమూర్తి సంయుక్తంగా పింకు బెలూన్లు గాలిలోకి వదిలి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు, విద్యార్థినిలు ప్లకార్డులను ప్రదర్శిస్తూ ఆడపిల్లలు జాతికి సంపద, ఆడపిల్లలే జాతికి నిజమైన సంపద, ఆడపిల్లలు భారం కాదు కుటుంబానికి భరోసా, మగ, ఆడ లింగ నిష్పత్తిని కాపాడుకోవలసి అవస రం ఎంతైనా ఉందని అనే స్లోగన్లుతో పట్టణమంతా మారుమ్రోగింది. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు ఉన్న గౌరవం ప్రపంచలో ఏ దేశానికి లేదని, చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆలో చన మహిళలు మీద ఉన్న గౌరవం అన్నారు. రానున్న కాలంలో మహిళలు చురుకైన పాత్ర వహించి దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి అన్నారు. ఏ.పి.శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ మూర్తి అని, స్త్రీ లేకపోతే సృష్టి లేదన్నారు. దేవాలయంలో దేవుడి మీద భక్తి, కుటుంబంలో మహిళలు మీద గౌరవం ఉండాలన్నారు. మహిళలకు చట్ట సభలో 33 శాతం, స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఎన్డీఏ ప్రభుత్వం ఆశయం అని ఉపసభాపతి అన్నారు. కలెక్టరు నాగరాణి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ▶మిగతా 2లో..

ప్రగతి పథంలో మహిళలు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం : లింగ సమానత్వం, పురుషులతో సమానంగా వేతనం, గుర్తింపు, విలువ ఇవ్వాలన్నదే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రధాన ఉద్దేశమని ఆర్థిక స్వాతంత్రం , స్వావలంబనే కాకుండా అన్ని రంగాల్లో మహిళలు ప్రగతి పథంలో పయనించడం మహిళా శక్తికి నిదర్శనమని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం శాసనసభ్యులు, ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళ విద్యావంతురాలు ▶మిగతా 2లో..

మహిళల ఆర్థికాభివృద్ధి, భద్రతకు ప్రాధాన్యత

మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : రాష్ట్రంలో దీపం-2 పథకం కింద వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి రాష్ట్రంలోని కోటి మందికిపైగా మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత వంట గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. అలాగే ప్రస్తుతం పార్లమెంట్‌లో ప్రవేపెట్ట బోయే మహిళల అక్రమ రవాణా నిరోధక బిల్లుకు తాము పూర్తిగా మద్దత్తిస్తామని మంత్రి చెప్పారు. స్థానిక సిఆర్.రెడ్డి డిగ్రీ కాలేజి ఆడిటోరియంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలను జిల్లా యంత్రాంగం అంబరాన్నంటేలా నిర్వహించారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జేసీ పి.ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.131.82 కోట్ల రూపాయల రుణాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఏలూరు జిల్లాలో 3.85 లక్షల మందికి పైగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్లు అందించామన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధి, భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, మహిళల భద్రత అంశం, శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రస్తకే లేదన్నారు. మహిళల భద్రతకు ఉద్దేశించిన 181 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి మహిళలు తమ సమస్యలు తెలియజేసి పరిష్కారం పొంద వచ్చన్నారు. ప్రస్తుతం ధాన్యం సేకరణ చేసిన 24 గంటలలోగా రైతుల ఖాతాలో సొమ్మును జమచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళలకు కేన్సర్ స్క్రీనింగ్ ఉచితంగా చేస్తున్నా మన్నారు. కేన్సర్ మహమ్మారిని ప్రారంభ దశలో గుర్తిస్తే నివారించవచ్చన్నారు. ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయన్నారు. ప్రత్యేక పారిశ్రామికాభివృద్ధి పాలసీలో భాగంగా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతీ మహిళా అభివృద్ధి సాధించాలన్నారు. తన పరిశ్రమలలో 72 శాతా ▶మిగతా 2లో..

ఐక్యమత్యంతో హక్కులు సాధించుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: మహిళా సాధికారత సాధించాలంటే మహిళల్లో ఐక్యత అవసరం ఎంతైనా ఉందని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ నాయకురాలు బి.అరుణ అన్నారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో శనివారం మహిళా నాయకులు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన అరుణ మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల అందరూ మాట్లాడేవారని కానీ మహిళలకు సంబంధించిన చట్టాలు రూల్స్ అధికారులు విషయంలో అవి అమలు కావడం లేదని వీటి కోసం మహిళలు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వి.రావు, ప.గో.జిల్లా రీజినల్ కార్యదర్శి అల్లం సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఇంకా ముందంజలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెనకబాటులు తనం పనికిరాదని ధైర్యంగా ముందుండి పోరాడాల్సిన బాధ్యత ఉందని, కుటుంబ అవసరాలే కాకుండా సమాజం ఉద్యోగ బాధ్యతలు పట్ల కూడా బాధ్యత వ్యవహరించాల్సిన ▶మిగతా 2లో..

మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు

◆ రూ.9.47 కోట్లతో ఉచిత కుట్టు శిక్షణ ◆ కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : బీసీ, కాపు, అగ్రవర్ణ పేద మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 9.47 కోట్లతో ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాలు ▶మిగతా 2లో..

హక్కులు సాధించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

అవసరం ఉందన్నారు. మహిళా రీజినల్ నాయకులు ఎంవిఎల్ కుమారి, సత్యవేణి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం సీతారాం ప్రసాద్, ప్రజానాట్య మండలి నాయకులు చాంద్ బాషా తదితరులు మాట్లాడారు. అనంతరం యూనియన్ తరపున జిల్లాలోని నాలుగు డిపో నుండి పాల్గొన్న మహిళ సభ్యులందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రాజు జేవి, ఎన్.రాజు, ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏలూరు ఫొటో – 17 : మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రభుత్వాసుపత్రి పారిశుధ్య కార్మికులు

మహిళలు స్వావలంబన సాదించాలి–ఏఐటియుసి

విశాలాంధ్ర –భీమవరం: మహిళ అభివృద్ధి చెందితే ఆ కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందినట్లేనని, మహిళలు స్వావలంబన దిశగా పయనించాలని ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం ప్రభుత్వాసుపత్రి పారిశుధ్య మహిళా కార్మికులు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహిళల శ్రమను దోచుకుంటున్నారని హక్కుల కోసం పోరాడాలన్నారు. వివక్షతకు వ్యతిరేకంగా, సమాన అవకాశాల కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహిళామణుల స్ఫూర్తితో మహిళలు ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు పి.రమాదేవి, ఝాన్సీ, మాధవి, కల్యాణి, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మార్పుతోనే మహిళా సాధికారత
బడేటి మీనా మహాలక్ష్మి...

విశాలాంధ్ర – ఏలూరు : మార్పుతోనే మహిళా సాధికారిత సాధ్యమని స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) సతీమణి బడేటి మీనామహాలక్ష్మి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక మూడవ డివిజన్ లో టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బడేటి మీనా మహాలక్ష్మి మహిళలతో ఇష్టా గోష్టిగా మాట్లాడుతూ మహిళాభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమని, కుటుంబంలో ఒక మహిళా విద్యావంతురాలైతే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. విద్యతోనే ప్రగతి సాధ్యమని, ప్రతీ ఇంట్లో బాలికల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ప్రతీ మహిళా విద్యావంతురాలైతే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు జాలా సుమతి బాలాజీ మాట్లాడుతూ మహిళల సాధికారతకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో చేయూతను ఇస్తున్నాయని,వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతీ మహిళా ప్రగతిపథంలో నడవాలన్నారు. మహిళలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమసత్తాను చాటి, మన దేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ మహిళా తనకు అభిరుచి ఉన్న రంగంలో అభివృద్ధి చెందేందుకు ప్రయత్నిం చాలని, అందుకు ప్రోత్సాహం వారి ఇంటినుండే ప్రారంభంకావాలన్నారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, డివిజన్ అధ్యక్షులు వెంకటరమణ, కార్యదర్శి శివశంకర్, త్రిమూర్తులు, యు.రూపేష్, వీర బత్తిన రత్తయ్య వనిత, రిజ్వానా సుల్తానా బేగం, ప్రమీల ప్రసన్న, రాగోగుల సురేష్, పెద్దిరాజు, కిషోర్ మాస్టర్ పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి మహిళలే కీలకం

(మొదటి పేజీ తరువాయి)

దశాబ్ద కాలం మహిళలు సాధించిన విజయాలు, హక్కులు, సమానత్వం, సాధికారత లక్ష్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. మగవారితో సమానంగా మహిళలకు అవకాశాలు కల్పిస్తే మంచి ఫలితాలు సాధిస్తారని అన్నారు. ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి కుటుంబంలో ఈరోజు పండుగ రోజు అన్నారు. ప్రతి గ్రామంలో జనాభాలో సగం మహిళలు, గ్రామ దేవత ఉంటారని, ప్రతి ఇంట్లో స్త్రీ మూర్తి ఉంటుందని తెలిపారు. అన్ని రంగాలలో మహిళలకు అవకాశాలు ఇచ్చినట్లయితే మగవారి కంటే మంచి విజయాలు సాధిస్తారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పి ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, శాసన మండలి సభ్యులు బొర్రా గోపీమూర్తి, జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, జిల్లా ఎయస్పి వి.భీమారావు, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రగతి పథంలో

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు అయితే ఆ కుటుంబం మాత్రమే కాకుండా చుట్టుపక్కల సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళలు తమ కష్టాలను, సమస్యలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలన్నారు. భీమవరం శాసనసభ్యులు, ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ స్త్రీ లేకపోతే సృష్టి లేదని, ఈ సృష్టికి మూలం స్త్రీ అని, మహిళలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ దేవతామూర్తులు నడియాడతారన్నారు. శాసనమండలి సభ్యులు బొర్రా గోపిమూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిందని, ఎంతోమంది మహిళలు తమ హక్కులు కోసం అనేక ఉద్యమాల ద్వారా పోరాటం చేసి సాధించిన ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని పేర్కొన్నారు. రాష్ట్ర ఏపీ ఏఎస్ సిపిసి చైర్మన్ పీతల సుజాత మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు మహిళలకు పురుషులతో పాటు ఆస్తిలో సమాన హక్కు కల్పించి మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచారని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాటిన డ్వాక్రా విత్తనం నేడు మహావృక్షమై కోటి మంది మహిళలు డ్వాక్రా మహిళా సంఘాలుగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీ ఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుణకుమారి, ట్రైనీ డి.ఎస్పి మానస, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఏఎస్పి భీమారావు, ఆర్డీవో కె .ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఐ సి డి ఎస్ పిడి సుజాత రాణి, డి ఆర్ డి ఎ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, డీఈవో ఇ.నారాయణ, ఎల్ డి ఎం వి.నాగేంద్రప్రసాద్, జిల్లా అధికారులు, డ్వాక్రా, మెప్మా మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నికి పైగా మహిళలు ఉద్యోగ అవకాశాలు కల్పించున్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారన్నారు. కుటుంబంలో మహిళ విద్యావంతురాలైతే ఆ కుటుంబం అంతా అభివృద్ధి చెందుతుందన్నారు. కుటుంబంలో బాలికా విద్యపై తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మహిళా సాధికారతకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. నూతన పారిశ్రామిక విధానంలో మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నామని, స్వయం సహాయక సంఘాల సభ్యులైన మహిళలకు రుణాలు అందించి స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఏలూరులో పిఎంఈజిపి పథకంలో లబ్ధిదారులకు ఏలూరులో శిక్షణ కేంద్రం నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ వందనాల దుర్గా భవాని, కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్. పెదబాబు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.విజయరాజు, ఐసిడిఎస్ పీడీ శారద, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖాధికారి ఆర్వి. నాగరాణి, ఉద్యానవనాలు శాఖ డిడి రామ్మోహన్, ప్రభుత్వులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తుందని కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. శనివారం కాకినాడ రూరల్ కాపుల వినాయక కళ్యాణ మండపంలో జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలకు టైలరింగ్ పై మూడు నెలలు ఉచిత శిక్షణ కల్పించిన అనంతరం ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తామన్నారు. ఈ పథకం క్రింద జిల్లాలో 3,789 మందికి ఈ కార్యక్రమం ద్వారా రూ.9.47 కోట్ల నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజక వర్గంలో 481 మందికి కుట్టు శిక్షణ కార్యక్రమం

–ఎమ్మెల్యే పంతం నానాజీ : కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి 481 మంది మహిళలు శిక్షణ పొందుతున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలు, రైతులు ఎక్కడ ఇబ్బంది పడిన వెంటనే గౌరవ ఉప ముఖ్యమంత్రి స్పందించి ఆదుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ, కాపు, అగ్రవర్ణ పేద మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క మహిళ సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ శ్రీనివాసరావు ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సమాజంపై అవగాహన ఉండాలి
సీపీఐ పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య

విశాలాంధ్ర – బుట్టాయిగూడెం: మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా సమాజంపై అవగాహన కలిగి ఉండా లని సీపీఐ డివిజన్ కార్యదర్శి కారం దారయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని కొత్తపేట నూతన కాలనీలో శనివారం ఎన్ఎఫ్ఐడబ్ల్యు జెండాను ఎగరవేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అరికట్టేందుకు ప్రత్యేక మహిళా చట్టాలను రూపొందించి వాటిని పటిష్టంగా అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మండల అధ్యక్షురాలు తెల్లం వీరమ్మ, పండు సీత, సరియం దుర్గమ్మ, కె ముత్తమ్మ, మడకం గౌరమ్మ, కారం వెంకటలక్ష్మి, పెడకం గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆడ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలి

విశాలాంధ్ర– నూజివీడు టౌన్: ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించడం తల్లి దండ్రులు బాధ్యత అని 15వ అదనపు జిల్లా జడ్జి ఏ నాగ శైలజ పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినో త్సవం పురస్కరించుకుని 15వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండాలన్నారు. మహిళలు ఆర్థికంగా వాళ్ల కాళ్ళ మీద వాళ్లు నిలబడిన నాడే అసలైన ఆర్థిక పురోగతి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ న్యాయధికారులు, అడ్వకేట్లు, గుమస్తాలు, ఏపీపి, మహిళ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ.ఎన్.ఎఫ్.ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో
అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర – కుక్కునూరు : కుక్కునూరు మండలం బరపరటి నగర్ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, సిపిఐ కుక్కునూరు మండల సమితి ఆధ్వర్యంలో తొలుత కేక్ కట్ చేశారు.సీనియర్ మహిళా సమాఖ్య నాయకురాలు గాదిద వెంకటరమణ జెండా ఆవిష్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం సోడే వెంకమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న జరుపుకోవాలని, ఈ దినోత్సవాన్ని తొలుత అంతర్జాతీయ మహిళా శ్రామిక కార్మిక దినోత్సవంగా పిలిచేవారన్నారు. ఐక్యరాజ్య సమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవ హక్కులు, బలంగా ఉండి ప్రపంచవ్యాప్తంగా మహిళలు రాజకీయ, సామాజిక హక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుకోంటున్నామన్నారు. రోజురోజుకి మహిళలపై, చిన్నారులపై, అత్యాచారాలు, దాడులు,గృహహింసలు,పెరిగిపోతున్నాయని ఎన్ని చట్టాలు ఉన్నా మహిళలకు రక్షణ లేకుండా పోతుందని మహిళలు ఇవన్నీ కూడా ధైర్య సాహసాలతో ఎదుర్కొని మహిళా సాధికారత సాధించుకోవాలన్నారు.1908 మే 3 చికాగో నగరంలో, 1909 న్యూయార్క్ లో ఫిబ్రవరి 28 1910 కోపెన్ హగెన్ లో ప్రారంభమైన మహిళా ఉద్యమం నేటికీ మహిళల హక్కుల కోసం భద్రత కోసం ఎన్నో పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. సమాజంలో మహిళలకు రాజకీయంలో కూడా సమానత్వ హక్కులను కల్పించేలా ప్రభుత్వం ముందడుగు వేయాలని కోరారు.సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొన్నే లక్ష్మయ్య మాట్లాడుతూ పురుషులతో మహిళలు పోటీ పడుతున్నారని మహిళలు తలుచుకుంటే సాధించలేనిదని ఏమీ ఉందని కొనియాడారు . మహిళలు ఆర్థికంగా.. రాజకీయంగా.. సామాజికంగ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి మైసాక్షి వెంకటా చారి, కారంజ్యోతి, దూలమ్మ, నరసమ్మ, రుచిత, సుశీల, బీమమ్మ, రామమ్మ, కమల, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : ఏజెన్సీలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేసే వారు ఉంటారని అందుకు నిదర్శనం తపన ఫౌండేషన్ అని పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు అన్నారు. శనివారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి దానిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయులు సమాజానికి సేవ చేస్తూ ప్రజల అవసరాలను తీర్చే మహా నాయకుడని కొనియాడారు. ఉచితంగా వాటర్ ప్లాంట్ తో పాటు వాటర్ ట్యాంకును కూడా అంద చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, ఏలూరు జిల్లా బిజెపి కార్యదర్శి చాట్రాతి ప్రసాదు, ఏలూరు జిల్లా బిజెపి ఎస్టి మహిళ మోర్చా అధ్యక్షురాలు వంక కాంచనమాల,మండల వైస్ ప్రెసిడెంట్ భీమిరెడ్డి సత్య వర ప్రసాద్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నాన్న... నీకు నేనున్నా...!

విశాలాంధ్ర - ఏలూరు : ఈ ఫోటోలో కనిపిస్తున్న బాలిక పేరు లహరి.తండ్రి పేరు కృష్ణ.పెదపాడు మండలం వట్లూరు గ్రామానికి చెందిన కృష్ణ కూలి పనులు చేసుకుని జీవిస్తూ ఉంటాడు. లహరి వట్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతోంది. ప్రతి రోజు పనికి వెళ్లొచ్చాక వీరి ఇంటికి సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ దగ్గరకు వెళ్లి ఇంట్లో వంటకు కావలసిన వంట చెరకును కృష్ణ ప్రతిరోజు ఏరుకుని తీసుకొస్తూ ఉంటాడు.ఎప్పటిలాగే లహరి సాయంత్రం నాలుగు గంటలకు పాఠశాల నుంచి ఇంటికి వచ్చింది. నాన్నతో కలిసి కట్టెలు ఏరుకు రావడానికి రైల్వే ట్రాక్ వద్దకు వెళ్ళింది. నాన్న చేస్తున్న కష్టాన్ని చూసిన లహరి చలించి పోయింది. పొట్టకూటి కోసం తండ్రి వంటకు పుల్లలు పోగు చేసుకుని,పుల్లల మోపును తలపై పెట్టుకుని, మరో పెద్ద కట్టెను భుజాన వేసుకొని వస్తున్నాడు. తండ్రి కష్టాన్ని చూడలేక తండ్రి భుజాలపై ఉన్న పెద్ద కట్టెను ఆ చిన్నారి తన భుజాలపైకి తీసుకుంది. దాదాపు రెండు కిలోమీటర్ల నడిచి తండ్రి, కూతుళ్లు ఇద్దరు ఇంటికి చేరుకున్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ట్రైబల్ రూరల్ అర్బన్ సర్వీస్ సొసైటీ ద్వారా ఉండ్రాజవరపు రూతు శ్రీదేవి ఆధ్వర్యంలో పొంగుటూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ శివకుమార్, డాక్టర్ పవన్ గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ గోకలే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సేవా సంస్థల ద్వారా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలంతా వినియోగించుకోవాలని, వైద్యులు ఇచ్చిన సూచనలు మేరకు తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బర రవి, వీఆర్వో రమేష్, ఉండ్రాజవరపు ప్రభావతి, ఉపాధి రాజ్‌కుమార్, డేవిడ్ రాజ్, గెద్దంమిలోర్డ్, సంస్థసభ్యులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందంజ

విశాలాంధ్ర - చింతలపూడి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చింతలపూడి శాఖ ఆధ్వర్యంలో చింతలపూడి నగర పంచాయితీ కమిషనర్ పావనిని ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయంగా మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా విజయాలు సాధిస్తున్నారని వక్తలు అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేసారు. కమిషనర్ కు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ ఎ. అప్పారావు , కన్వీనర్ నాగ చిన్నారావు , ట్రెజరర్ విశ్వేశ్వరరావు, సభ్యులు తేరేజమ్మ , టి. అప్పారావు , టి. విజయనంద్ , ఎం. సత్యేంద్ర కుమార్ , కె. శేషగిరి రావు , ఎస్ . సూర్యకుమార్ పాల్గొన్నారు.

మహిళలు సాధికారత సాధించాలి

ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నెక్కంటి జగదాంబ

విశాలాంధ్ర - నర్సాపురం: మహిళలు అకాశంలో సగం కాదు ఆకాశాన్నే ఆక్రమించాలని, అన్ని రంగాల్లో దూసుకుపోవాలని ఎ.పి.మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నెక్కంటి జగదాంబ పిలుపునిచ్చారు. నరసాపురం మండలం రుస్తుంబాద మహిళా సమాఖ్య అధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జగదాంబ జెండా ఆవిష్కరించి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సాధికారత, సమానత్వం కోసం, మహిళలు నిరంతరం పోరాటాలు చేయాలన్నారు. గౌరవప్రదమైన జీవితం దాతృత్వం కాదని ఇది మహిళల హక్కని పోరాడి హక్కులు సాధిద్దామని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం స్ఫూర్తితో మరింత ముందుకు సాగుదామని ఆమె దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మహాళా సమాఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజంలో స్త్రీ పాత్ర ముఖ్యమైనది

విశాలాంధ్ర - చింతలపూడి : స్త్రీ లేకపోతే మెతుకే లేదని రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు ప్రతిభ అవార్డు గ్రహీత కంభం సుజాత అన్నారు. చింతలపూడి స్థానిక మేరీ ఎమ్మాక్యులేట్ పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ డేనియ, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సోఫియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు ప్రతిభ అవార్డు గ్రహీత కంభం. సుజాత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర ముఖ్యమైనదని మదర్ థెరిసా, సావిత్రిబాయి పూలేలు సమాజానికి ఎంతో సేవ చేశారని సుజాత అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సుజాతను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ డేనియ ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సోఫియా ఫాదర్ మాథ్యూ కామా, పెరుమాళ్ళపల్లి సంజీవ్ కుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు.

సమాజంలో స్త్రీలను గౌరవించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో రాజవరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గ్రామ సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల్ని సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేశారు. తుక్కయ్య మాట్లాడుతూ స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదని, స్త్రీమూర్తులందరినీ కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నదని తెలియజేశారు. సమాజంలో స్త్రీలను గౌరవించడం, సమానత్వం కలిగి ఉండటం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పి .రామచంద్ర రావు, గ్రేడ్ 5 కార్యదర్శి కె .అచ్యుత్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

అంగనవాడీ టీచర్లకు ప్రతిభా అవార్డులు

విశాలాంధ్ర - ముదినేపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అంగనవాడి కేంద్రాల టీచర్ల ప్రతిభను పరిశీలించి గుర్తింపు పొందిన వారు ప్రతిభా పురస్కారాలు , ప్రశంసా పత్రాలు అందుకున్నారు. సింగరాయపాలెం సెక్టార్ పరిధిలో అల్లూరు అంగనవాడీ కార్యకర్త సిహెచ్ భాగ్యలక్ష్మి, సింగరాయపాలెం వి రత్న తులసి, వడాలి సెక్టార్ పరిధిలో చిగురుకోట కె అరుణ్ కుమారి, వడాలి పి జ్యోతి, కొత్తపల్లి సెక్టార్ పరిధిలో ప్రొద్దువాక ఎన్ సంధ్యారాణి, వైవాక జి రోజారాణి, ముదినేపల్లి సెక్టార్ పరిధిలో వి రాధాకృష్ణకుమారి, ఎం జ్యోతి లకు ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ వి దీప్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సిహెచ్ ప్రసూన , ఝాన్సీ , సుందరమ్మ , అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వెలుగు కార్యాలయ ఏపీఎం ఎస్ శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో మహిళలు ఆర్థికంగా , సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు ఆపరేటర్ ఎస్ సారిక , అకౌంటెంట్ టి రజిని , సిసి నున్న నాగలక్ష్మి , క్రాంతి మహిళ సమైక్య అధ్యక్షురాలు యార్లగడ్డ మహాలక్ష్మి , వెలుగు మిత్రాలు కుర్మ కానుకుల మరియమ్మ , ఇంతేటి ధనలక్ష్మి , జె బ్యూలారాణి , అశ్విని లను మండల మహిళా సమైక్య ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో వెలుగు మిత్రాలు, మండల, గ్రామ సమైక్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు సన్మానం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : స్త్రీ లేనిదే సృష్టి లేదని పరింపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మహిళ పారిశుధ్య కార్మికులను, సచివాలయ మహిళ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. మహిళా పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. సచివాలయాల మహిళా ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. మహిళలు అన్ని రంగాలలో ధైర్యంగా ముందుకు వెళ్లాలని సురేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి చిన్నబాబు, సచివాలయాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

పి-4 సర్వే మొదలు

విశాలాంధ్ర - లింగపాలెం: పి-4 సర్వేను లింగపాలెం మండలంలో ఎంపీడీవో కే.వాణి ప్రారంభించారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం సర్వే మార్చి 25 వరకు జరుగుతుందని తెలిపారు. ఈనెల 21న సర్వేకు సంబంధించి అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్దేశించిన వివరాలపై సర్వే నమోదు చేస్తామని ఎంపీడీవో వివరించారు. నిరుద్యోగులైన యువత ఇంటి వద్ద నుంచి ప్రభుత్వం నిర్దేశించిన పనులు చేసేందుకు ముందుకు వచ్చే వారి వివరాలను సేకరించే ప్రక్రియ చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. వర్క్ ఫ్రం చేసే వారి వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు.

మహిళా గ్రామ రెవెన్యూ అధికారులకు సన్మానం

విశాలాంధ్ర - లింగపాలెం : మండలంలో గ్రామ రెవెన్యూ అధికారులుగా పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రసాద్, కార్యాలయం సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా వీరి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ నాగబాబు, మండల రెవెన్యూ అధికారుల అసోసియేషన్ నాయకులు గోపి, అప్పారావు పాల్గొన్నారు.

జాతర నిర్వహణకు పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర - భీమడోలు : జాతర నిర్వహణకు పటిష్ట బందోబస్త్ ఏర్పాట్లు చేస్తున్నామని భీమడోలు సిఐ యూజే విల్సన్ తెలిపారు. భీమడోలు జాతర ఏర్పాట్లను సిఐ, స్థానిక ఎస్ఐ సుధాకర్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా సిఐ విల్సన్ మాట్లాడుతూ ఈనెల 9వతేది ఆదివారం భీమడోలు జాతర సందర్భంగా ఆదివారం జాతర కమిటీ, పోలీస్ సమిష్టి నిర్ణయంతో స్థానిక రైల్వేగేటును మూసివేస్తున్నట్లు సిఐ తెలిపారు. డ్యూటీలో ఏడుగురు ఎస్ఐ లు, 34 మంది ఏఎస్ఐ, పీసీలు, 64మంది హోమ్ గార్డులు మొత్తం 107మంది విధులు నిర్వహిస్తున్నట్లు, పబ్లిక్ కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సీసి కెమెరాల పర్యవేక్షణలో పటిష్ట బందోబస్త్ నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు సిఐ విల్సన్ పేర్కొన్నారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

విశాలాంధ్ర - లింగపాలెం : సమాజాభి వృద్ధిలో మహిళల పాత్ర కీలకమైనదని రాజీవ్ థామస్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ మారుమూడి.థామస్ లింగపాలెం మండల పంచా యతీ విస్తరణ అధికారి రత్నకుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ధర్మాజీగూడెంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మహిళా అధికారులను వీరు సన్మానించారు. లింగపాలెం మండల పరిషత్ అధ్యక్షురాలు కే.వాణి, లింగపాలెం మండల పరిషత్తు కార్యా లయ నిర్వహణ అధికారి ఎం,కళ్యాణి, ధర్మాజీగూడెం పంచాయతీ కార్య దర్శి స్వరాజ్యలక్ష్మిలను ఘనంగా సత్కరించి వీరి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ మహిళలకు ఉన్నశక్తితో భావితరాలకు మార్గదర్శకులుగా నిలవాలని కోరారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

విశాలాంధ్ర - కలిదిండి : మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజ కీయంగా ఎదిగినప్పుడే గ్రామాలు, పట్టణాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు. శ్రీనివాస రావు అన్నారు. శనివారం మండలంలోని మట్టగుంట గ్రామంలో ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళ ప్రజా ప్రతినిధులను, అంగన్వాడి, ఆశ వర్కర్లను ఘనంగా సన్మా నించి, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అండ్రాజు. రత్నమణి, ఎంపీటీసీ సభ్యురాలు స్వరూపారాణి, ఉపసర్పంచ్ సుజాత, కూటమి నాయకులు నాగిడి. వీరబ్రహ్మం, తిరుమాని. పాండురంగారావు, అండ్రాజు. దుర్గారావు, తిరుమాని గోపాలకృష్ణ, తిరు మల శెట్టి. ఈశ్వర పరశురాముడు, దున్నా. సత్య నారాయణ, చావత్తుల. భక్తి నాదం, కొపనాతి. రాము, వాతాడి. రాం బాబు, పంచాయతీకార్యదర్శి గంగాశంకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ జిల్లాయే లక్ష్యం : ఎంపీ పుట్టా

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు పట్టణ పరిధిలో జన్మ భూమి పార్క్ సమీపంలో రూ. 20.50 లక్షలు ఎంపీ నిధులతో చేప డుతున్న బీసీ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నూతన నిర్మాణానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ నూర్జహాన్ పెద బాబు, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ లతో కలిసి శనివారం శంకు స్థాపన చేశారు. ప్రభుత్వం ప్రతి ఏటా ఎంపీ కోటా కింద మంజూరు చేసే రూ.5 కోట్లను దీర్ఘకాలిక అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయిస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. యాదవ సంఘం నాయ కులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయిం చిన ఎంపీకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి మహిళ తమ హక్కులను కాపాడుకోవాలి

- సీపీఐ ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ

విశాలాంధ్ర - ఏలూరు : ప్రతి మహిళ తమ హక్కులను కాపాడుకోవాలని సిపిఐ ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం ద్వారకా నగర్, బీడీ కాలనీ లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మావూరి విజయ మాట్లాడుతూ విద్యతోనే మహిళల అభివృద్ధి జరుగుతుందని, ప్రతి మహిళ తమ తమ హక్కులను కాపాడుకుంటే సుఖవంతమైన జీవితం లభిస్తుందన్నారు. కుటుంబంలో ప్రతి తల్లిపాత్ర ఎంతో ముఖ్యమైనదని ఆడపిల్లల విద్యను ప్రోత్సహించినప్పుడే ఆ కుటుంబం,ఆ సమాజం బాగుపడుతుందని తెలిపారు. ఇంటిలో మహిళలను గౌరవించినట్లే బయట స్త్రీలతో కూడా సభ్యతతో మెలగాలన్నారు. తల్లిదండ్రులు కష్టం పిల్లలకు తెలిసినట్లు పెంచితేనే, వారికి జీవితం పట్ల బాధ్యత ఏర్ప డుతుందని తెలిపారు. మగ పిల్లలను నైతిక విలువ లతో పెంచుతూనే ఆడబిడ్డలకు స్వేచ్ఛగా నిర్ణ యాలు తీసుకునేలా తీర్చిదిద్దాలని తెలిపారు. మహి ళలకు సహనంతో పాటు,ధైర్యంతో కూడా సమాజంలో, కుటుంబంలో ముందుండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వి.లక్ష్మీ,అనిత, దేవకి సత్యవతి, భారతి,సుజాత, భవాని,ఆదిలక్ష్మి,కుమారి శిరీష, సోనియా తదితరులు పాల్గొన్నారు.

మహిళలతోనే సమాజం మనుగడ

విశాలాంధ్ర - తణుకు :స్వేచ్ఛ, సమానత్వం, శ్రమదోపిడీ, 8గంటల పనిదినం, ఓటు హక్కు సాధన, లింగ వివక్షత, లకు వ్యతిరేకంగా శ్రామిక మహిళలు, కమ్యూనిస్టు, సోషలిస్టు మహిళలు ప్రపంచవ్యాపితంగా సాగించిన పోరాటాల ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. అంత ర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా శనివారం తణుకు వంక సత్యనారా యణ సురాజ్య భవన్‌లో భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ ఐడబ్ల్యు) ఆధ్వర్యంలో గౌరవ ప్రదమైన జీవితం దాతృత్వం కాదు ఇది మహిళల హక్కు అందుకై పోరాడుదాం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సావారపు దేవి సదస్సుకు అధ్యక్షత వహించారు. ఈసద స్సులో రిటైర్డ్ జిల్లా జడ్జి అడబాల లక్ష్మి,డిగ్రీ కళా శాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎస్. మనోరమ, ప్రముఖ స్త్రీ వైద్య నిపు ణులు డాక్టర్ వంక వసుంధర,మహిళా ఉద్యమ నాయకురాలు వావిలాల సరళాదేవి, రిటైర్డ్ లెక్చరర్ భూపతిరాజు ఝాన్సీ, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, రాష్ట్ర సమితి సభ్యురాలు వై. నాగలక్ష్మి లు మాట్లాడుతూ మహిళలు లేనిదే సమాజ మనుగడ లేదని మహిళలకు సమున్నత అవకాశాలు ప్రభుత్వాలు వేసే భిక్ష కాదు హక్కని పేర్కొన్నారు. మహిళల సంక్షేమానికి ఇస్తున్న పథకాలు ప్రభుత్వాల దాతృత్వం కాదని అది వారి హక్కని పునరుద్ఘాటించారు.మహిళలు అణచివేతకు వ్యతిరేకంగా స్వేచ్ఛ, సమానత్వం లక్ష్యంగా సంఘటిత పోరాటాలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు,మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి వలవల అరుణ కుమారి, తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.నాగలక్ష్మి,వడ్డాది మేరీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రామిక మహిళలు సావారపు దేవీ, ధర్మాని పుష్పలత, మహిళా నాయకురాలు వావిలాల సరళాదేవి,డాక్టర్ వంక వసుంధర, రిటైర్డ్ జడ్జి అడబాల లక్ష్మి, యస్. మనోరమ, భూపతిరాజు ఝాన్సీ సికిలే పుష్పకుమారి, వై. నాగలక్ష్మిలను దశ్శాలువ, పూలమాల లతో ఘనంగా సత్కరించారు.

టెన్త్ విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం

ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి



విశాలాంధ్ర - గణపవరం : రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిం చిందని తాడేపల్లిగూడెం ఆర్టీసీ డిపో మేనే జర్ యేలూరి సత్యనారాయణమూర్తి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్ ఎస్ సి (పదో తరగతి) పరీక్షలకి హాజరయ్యే విద్యార్థులు కేవలం వారి హాల్ టికెట్ ఆధా రంగా ఏ విధమైన బస్సు పాస్ లేకపోయినా కూడా పల్లె వెలుగు, అల్ట్రాపల్లె వెలుగు బస్సులలో ఈనెల 17వ తేదీ నుండి 31వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు ఉన్న రోజులలో ఈ ఉచిత ప్రయాణం చేయవచ్చునని ఆయన తెలి పారు. పరీక్ష జరిగే సమయంలోనే పదవ తరగతి విద్యార్థులు బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చునని తాడేపల్లిగూడెం ఆర్టీసీ డిపో పరిధిలోని విద్యార్థు లందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు.

యర్నమ్మ తల్లి జాతరలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండలం తోకలపల్లి గ్రామంలో ఎంతో వైభవంగా జరుగుతున్న యర్నమ్మ తల్లి జాతర మహోత్సవలలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యుల వారి ఆహ్వానం మేరకు శనివారం ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ మహోత్సవలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ వారు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చేపల చెరువులకు నీటిని విడుదల చేయండి

ఎంపీ మహేష్‌ని కోరిన రైతులు

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : వేసవి తీవ్రత నేప థ్యంలో నీటి కొరతను అధిగమించడానికి వీలుగా చేపల చెరువులకు నీటిని విడుదల చేసి ఆదుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో రైతులు ఎంపీ మహేష్ కుమార్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. నీటి కొరత కారణంగా జిల్లాలో చేపలు సాగు చేస్తున్న తాము ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. చేపల చెరువుల్లో తగిన స్థాయిలో నీటి నిల్వ లేకపోతే ఉత్పత్తి గణనీయంగా పడిపోవడానికి అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో తాగునీటి అవసరాల కోసం సమ్మర్ స్టోరేజ్ ట్యాం కులకు ప్రభుత్వం నీటిని విడుదల చేస్తుందని, వరి రైతుల అవసరాలు, తాగునీటి అవసరాలను తీర్చిన తర్వాత చేపల చెరువులకు సరిపడా నీటిని విడుదల చేయాలని రైతులు ఎంపీకి విన్నవించారు. తక్షణం స్పందించిన ఎంపీ మహేష్ నీటిని విడుదల చేసి రైతుల అవసరాలు తీర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలి

విశాలాంధ్ర - గణపవరం: మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని మహిళా చట్టాలను ఉపయోగిస్తే మంచి ఫలితాలు ఉంటాయని గణపవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ మూరా అలంకారం అన్నారు. గణపవరం గ్రామపంచాయితీ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా మహిళలు అన్నీ రంగాలలో అభివృద్ధి సాధించి ముందడుగు వేయాలని సర్పంచ్ అన్నారు. గ్రామసభకు హాజరైన మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమములో జనసేన నాయకులు తోట శ్రీను, టిడిపి నాయకులు కుసంపూడి సురేంద్ర కుమార్ రాజు, బిజెపి నాయకులు, గ్రామపంచాయతీ కార్యదర్శి శివరామప్రసాద్ (గ్రేడ్1, పంచాయతీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహపూర్వక గ్రామంగా ఆలమూరు ఎంపిక

విశాలాంధ్ర - ఆలమూరు : ఇంటి ఇల్లాలు చదువుకొంటే ఆ కుటుంబం మొత్తానికి వెలుగు నిస్తుందని, మహిళా స్నేహపూర్వక గ్రామంగా ఆలమూరును ఎంపిక చేయడంపై ఇంచార్జ్ డివిల్పిఓ, ఎంపీడీఓ ఏ రాజు, మండల డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ ఈదల నల్లబాబు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని శ్రీకృష్ణదేవరాయ కాపు కల్యాణ మండపంలో సర్పంచ్ నేలపూడి లావణ్య కుమార్ రాజా అధ్యక్షతన, కార్యదర్శి కె మోక్షంజలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సామర్లకోట నుంచి విచ్చేసిన మహిళా సమాఖ్య ప్రత్యేక అధికారి నిహారిక, వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గాభవాని, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బూసి విద్యా ప్రసన్న, ఏపిఎం ఎం అరుణకుమారి, మాజీ జడ్పీటీసీ దండంగి మమత పాల్గొన్నారు.అనంతరం వివిధ రంగాల్లో నిష్ణాతులైన పలువురు మహిళలకు ఘన సత్కారం చేశారు.

స్త్రీలను ఆట వస్తువుగా..

విశాలాంధ్ర - జగ్గంపేట : స్త్రీలను ఒక ఆట వస్తువులుగా సామ్రాజ్యవాద కంపెనీలు వాడుకుంటున్నాయని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి శాంతి అన్నారు. స్థానిక స్టాలిన్ భవన్ వద్ద ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమె హాజరై మాట్లాడారు. అలాగే ప్రగతిశీల మహిళా సంఘం పెద్దాపురం డివిజన్ అధ్యక్షురాలు కే లక్ష్మి మాట్లాడుతూ చట్టసభల్లో స్త్రీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వి చిట్టిబాబు, ఎన్ వరదరాజు, ఎస్ రామిరెడ్డి, కే బాపనమ్మ, కే వెంకటలక్ష్మి, కృష్ణవేణి చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను పరిచయం చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర-రాజమండ్రి: టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకే ఎం) నేడు భారతదేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఒడిదుడుకుల రోడ్లు , రోజువారీ నగర వినియోగానికి, ఆఫ్-రోడింగ్ అడ్వెంచర్ డ్రైవ్‌లకు బాగా సరిపోయే అద్భుతమైన జీవనశైలి యుటిలిటీ వాహనాన్ని కోరుకునే కస్టమర్ల కోరికలను తీర్చడానికి. అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అంచనాలను కొనసాగించడానికి రూపొందించబడినదని, టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా చెప్పారు. కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ దాని సంప్రదాయ దృఢత్వం, శక్తి మరియు పనితీరును నిలుపుకుంటూ దూకుడు మరియు అధునాతనమైన ఆల్-బ్లాక్ థీమ్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. హైలక్స్ బ్లాక్ ఎడిషన్ టొయోటా యొక్క ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, అధునాతన భద్రతా లక్షణాలు మరియు అత్యుత్తమ-తరగతి సౌకర్యం హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను దాని విభాగంలో ప్రత్యేకంగా నిలిపాయన్నారు. హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌లో భద్రతకు అమిత ప్రాధాన్యత ఉందని, ఇందులో 7 ఎస్ ఆర్ ఎస్ ఎయిర్‌బ్యాగ్‌లు, వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ డిఫరెన్షియల్ లాక్ , అత్యుత్తమ నిర్వహణ నియంత్రణ కోసం ఆటోమేటిక్ లిమిటెడ్ స్లిప్ డిఫరెన్షియల్ ఉన్నాయన్నారు. అదనంగా హిల్ అసిస్ట్ కంట్రోల్, డౌన్‌హిల్ అసిస్ట్ కంట్రోల్, వంపులు, కఠినమైన భూ భాగాలపై మెరుగైన భద్రతను అందిస్తాయన్నారు. ఫ్రంట్ పార్కింగ్ సెన్సార్లు ఇరుకైన ప్రదేశాలలో సౌలభ్యాన్ని జోడిస్తాయన్నారు. బుకింగ్‌లు ఇప్పుడు కస్టమర్ల కోసం తెరిచి ఉన్నాయని. డెలివరీలు మార్చి 2025 నుండి ప్రారంభం కానున్నాయని చెప్పారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఏపీఎస్ఆర్టీసీ అమలాపురం డిపో గ్యారేజ్ నందు ఆర్టీసీ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి శారద గైనకాలజిస్ట్ అమలాపురం రోహిణి హాస్పిటల్ విచ్చేసి మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటున్నారని, మహిళలకు ఉన్నత విద్యతో సాధికారత లభిస్తుందన్నారు. జిల్లాలోని నాలుగు డిపోల నుంచి ఉత్తమ మహిళా ఉద్యోగులను నగదు బహుమతితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణమూర్తి, రామచంద్రపురం డిపో మేనేజర్ భాస్కర రావు, రాజోలు డిపో మేనేజర్ ధనమ్మ, అసిస్టెంట్ ఇంజనీర్ గంగుమళ్ల రామలక్ష్మి దేవి, అసిస్టెంట్ మేనేజర్లు ప్రతిమాకుమారి, అచ్యుతాంబ, ఓపీఆర్ఎస్ సూపర్వైజర్ వరహాల బాబు, నాలుగు డిపోల సూపర్వైజర్లు మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సర్వం మహిళా మూర్తులే : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కొత్తపేట : సర్వం మహిళా మూర్తులేనని వారులేనిదే సృష్టి లేదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యానందరావు మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యత్ర నార్యస్తు పూజ్యంతే రమన్తే తత్ర దేవతా అంటే స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు ఉంటారన్నారు. అలాంటి స్త్రీలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. అమ్మగా, సోదరిగా, భార్యగా మగవారి జీవితానికి తోడుగా ఉండే స్త్రీకి ఈ రోజు ఒక్కరోజే కాదు ప్రతి రోజూ మహిళా దినోత్సవమే అని తెలిపారు. మహిళలకు తగిన గౌరవం, మర్యాద, గుర్తింపు ఇవ్వమడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యం, విద్యకు మూలమైన సరస్వతీ అమ్మవారు మహిళే అని వివరించారు. మహిళల అభివృద్ధి కోసం ఎన్నికలకు ముందు మహాశక్తి పథకాలు ప్రవేశపెట్టామని తెలిపారు. మహిళలు ఉద్యోగం చేస్తారని, కుటుంబాన్ని చూసుకుంటారని చెప్పారు. మన దేశానికి మూలమైన రాష్ట్రపతి కూడా మహిళే అని, మన రాష్ట్ర శాంతి భద్రతలను కాపాడే బాధ్యత ఒక మహిళా మంత్రి హోమ్ మంత్రి వంగలపూడి అనిత, దేశ ఆర్థిక వ్యవస్థను నడిపే నిర్మలా సీతారామన్ మహిళ అని గుర్తు చేశారు. మహత్తరమైన శక్తి ఉన్న మహిళా లోకానికి నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గంలో పలు ప్రభుత్వ, ఇతర కార్యాలయాల్లో సేవలు అందిస్తున్న మహిళలకు సత్యానందరావు, ఆకుల రామకృష్ణలు కలసి దుశ్శాలు వాలతో సత్కరించారు. అలాగే మేమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలు సమానత్వం కోసం పోరాడాలి : రజని

విశాలాంధ్ర - అమలాపురం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భట్నవిల్లి గ్రామ పంచాయతీ సమావేశపు హాలులో మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ పుణ్యమంతుల రజని, గ్రామ సర్పంచ్ తిరుకోటి సుజాత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన పుణ్యమంతుల రజని మాట్లాడుతూ మహిళలందరూ సమానత్వం కోసం పోరాడాలని, అన్ని రంగాల్లోనూ ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో భట్నవిల్లి గ్రామంలో మహిళలందరికీ స్ఫూర్తిగా నిలిస్తూ వివిధ రంగాలలో రాణిస్తున్న తొలి మహిళా శతావధాని ఆకెళ్ళ బాలభాను, తొలి మహిళా ఉపాధ్యాయురాలు మోసుగంటి లక్ష్మీ సత్యవతి మహేశ్వరరావు, తొలి తెలుగు ఉపాధ్యాయురాలు తొత్తరమూడి వరలక్ష్మి కృపావరం, తొలి మహిళా సర్పంచ్ ఇళ్ల లక్ష్మీ సత్యవతి, రెండవ, మూడవ మహిళా సర్పంచులైన నేదునూరి పెద్దింట్లమ్మ వెంకట్రావు, తిరుకోటి సుజాత ఆనందరావు, తొలి మహిళా ఎంపీటీసీ తొత్తరమూడి మరియమ్మ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రగతిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి: ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం"ను ఘనముగా జరిపినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ పి కృష్ణారావు తెలిపారు. మహిళలకు శుభాకాంక్షలు తెలిపి వారి హక్కులు, సమానత్వం, సాధికారత గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లోకేష్ మెహ్రా, సీనియర్ మేనేజర్, గ్లోబల్ ఎంగేజ్‌మెంట్-టెక్ అలయన్స్ (ఆవొ) మరియు విష్ణుప్రియ కృష్ణమూర్తి, అసోసియేట్ డైరెక్టర్, కస్టమర్ సక్సెస్, ఇన్ఫర్మేటికా విచ్చేశారు. సభని ఉద్దేశిస్తూ 'మహిళల ఆరోగ్యం, నాయకత్వం, సామాజిక ఒత్తిడి, మహిళా మార్గదర్శకుల పాత్ర' వంటి విషయాలను విశదీకరించారు. క్లౌడ్ కంప్యూటింగ్, ఆవిష్కరణలను నడిపించడానికి సాధికారత కల్పించడం, హ్యాకథాన్‌లు, నైపుణ్యాల అప్‌గ్రేడ్ వంటి పలు అంశాలను విశదపరిచారు. మేనేజ్మెంట్ డైరెక్టర్ ఎంవి హరనాధ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, డైరెక్టర్ అకాడెమిక్స్ డాక్టర్ కె సత్య నారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ డా జి నరేష్ , మహిళా సాధికారత సెల్ సభ్యులు డీన్ సిడిసి డా ఎం రాధికామణి, వివిధ విభాగాధిపతులు, మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ అలివేలు మంగా పద్మావతి, శ్రీ ఆండాళ్ సహిత వెంకటేశ్వర స్వామి దేవస్థానం 16వ వార్షికోత్సవం సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి, వెలగల సతీష్, రాచకొండ సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఉత్తమ క్రీడా పురస్కారాలు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు ఉత్తమ క్రీడా పురస్కారాలను జిల్లా ఇంచార్జి మంత్రి నారాయణ చేతులమీదుగా అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా కాకినాడలో జరిగిన జిల్లా వ్యాప్త అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఏడుగురు అంగన్వాడీ కార్యకర్తలు ఉత్తమ క్రీడా పురస్కారాలను అందుకున్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో సామర్లకోటకు చెందిన అంగన్వాడీలు అత్యంత ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా ఇంచార్జి మంత్రి నారాయణ వీరికి జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఐసిడిఎస్ పిడి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, సిడిపిఓ జి ఉష తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ...

విశాలాంధ్ర - జగ్గంపేట : మండల కేంద్రమైన జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రధాన వైద్యులు ప్రణీత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా వైద్యులకు, నర్సులకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. అలాగే మండలంలోని రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు శ్రీరామ్ ఆధ్వర్యంలో స్టాఫ్ ఆసుపత్రి వైద్యురాలు పూజను, నర్సులను ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో రాజపూడి ఆసుపత్రిలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించి వైద్యురాలు పూజతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బందితో పాటు ఎన్వైకె వాలంటీర్ అప్పన్న పుష్ప ప్రవల్లిక పాల్గొన్నారు.

మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడుగా కుంపట్ల పాల్ ప్రసాద్

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక బెరాకా ప్రార్థన మందిరంలో శనివారం మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైంది. ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా కుంపట్ల పాల్ ప్రసాద్, కార్యదర్శిగా సంపత్ ప్రభుదాస్‌ను ఎన్నుకున్నారు. పాస్టర్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షుడిగా జాన్ విల్సన్ బాబు, సంఘ ఫౌండర్ ఎస్ ఎలైజా, ఉపాధ్యక్షుడిగా ఏబీవీ ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా పల్లి నిల్సన్, ట్రెజరర్‌గా వాసా సామ్యేల్, జాయింట్ ట్రెజరర్‌గా బొన్ కుమార్ పాల్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మిరాకిల్ మినిస్ట్రీ డైరెక్టర్ పి ప్రవీణ్ పాల్, జిల్లా నాయకులు జోసెఫ్ ఆంధ్రూస్, రీజనల్ నాయకులు కే మణికుమార్, మహిళా నాయకులు సునీత పాల్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆప్తుడు సీఎం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రావులపాలెం : పేదలకు ఆప్తుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. వైద్యం ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న పలువురికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఆకుల రామకృష్ణతో కలిసి చెక్కులను అందజేశారు. వీరిలో నియోజకవర్గంలోని గ్రామాలవారీ వారి వివరాలు, బృందావనం ఖుషీ-ర్యాలీ రూ.39099, వంకా సత్తిబాబు - రాజవరం రూ.184518, గుంటూరి రామచంద్రరాజు - వసంతవాడ రూ.95837, కంటిపూడి దమయంతి - పేరవరం రూ.35000, అడపా వీరభద్రావతి - మువ్మిడివరప్పాడు రూ.36560, వత్సవాయి చంద్రశేఖర్ రాజు - ఈతకోట రూ.32900, అడపా దుర్గా భవాని - ముమ్మిడివరపాడు - రూ.91814, పొన్నసాయి సత్య - రూ.37034, పోతు నాగ సూర్య - రూ.26218 తదితరులు చెక్కులను సత్యానందరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరికి మొత్తం రూ.2237533 మంజూరు చేసిన ముఖ్యమంతి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. పేదలను ఆదుకోవడంలో, అండగా ఉండటంలో ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు ముందుంటారని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల సంపూర్ణ సాధికారితతోనే దేశాభివృద్ధి

విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రతీ మహిళా సంపూర్ణ సాధికారత సాధించనప్పుడే దేశాభివృద్ధిసాధ్యపడుతుందని. మహిళలు హక్కుల సాధన ప్రతీ ఒక్కరి బాధ్యత అని పెద్దాపురం తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎస్ఐ వి మౌనిక అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాయవరపు సత్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహసీల్దార్, ఎస్ఐ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల వ్యవస్థాపకుడు వీరబాబు, సీఐఈ రఘువీర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల పిల్లలు అందరూ మా సొంత పిల్లలేనన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థుల నుంచి ఆరుగురు ఉత్తమ తల్లులను ఎస్ఐ తహసీల్దార్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఓ వేణు, మజ్జి దుర్గా వీరబాబు, అప్పలరాజు, శివ, సరోజని, విశాల, దేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనుమతులు మంజూరు చేయండి : మంత్రి

విశాలాంధ్ర - కాకినాడ : లే అవుట్లు, బిల్డింగ్ నిర్మాణ అనుమతుల కోసం కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కూడా), కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చే దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అనుమతులు మంజూరు చేయాలని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పి నారాయణ అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ నగరానికి విచ్చేసిన మంత్రి పి నారాయణ..కాకినాడ జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి షణ్మోహన్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కమిషనర్ భావన, ఎమ్మెల్సీ పెరాబత్తుల రాజశేఖరంలతో కలిసి శారదమ్మ గుడి సమీపంలో ఉన్న నగరపాలక సంస్థ కార్యాలయంలో కాకినాడ నగరపాలక సంస్థ, అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి టౌన్‌ప్లానింగ్, అర్బన్ అథారిటీస్ విభాగాలపై అధికారులతో చర్చించారు. నగరపాలక సంస్థ, కూడా పరిధిలో కన్వర్షన్ ఆఫ్ ల్యాండ్స్, లే అవుట్స్, బిల్డింగ్ ప్లాన్స్ అనుమతులపై ఆరా తీశారు. ఎన్నింటికి అనుమతులు ఇచ్చారు..? ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి వంటి వివరాలను అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉండడానికి గల కారణాలు ప్రశ్నించారు. నగరపాలక సిటీ ప్లానింగ్ విభాగం అధికారులు ఇచ్చిన సమాధానాలపై మంత్రి మంత్రి నారాయణ లోతైన వివరణ కోరారు. రాష్ట్ర స్థాయి అధికారులతో ఆయన నేరుగా టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడి..కాకినాడ నగరపాలక సంస్థ వివరాలను అడిగి తెలుసుకున్నారు. టౌన్‌ప్లానింగ్, కూడా ద్వారా ఇన్‌కమ్ జనరేట్ చేసుకోవాలిన అధికారులు సూచించారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్‌కు సంబంధించి కూడాలో పెండింగ్‌లో ఉన్న 976 దరఖాస్తులను, నగరపాలక సంస్థలో పెండింగ్‌లో ఉన్న 204 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలన్నారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువును ఆరు నెలల పెంచాలని మంత్రి సూచించారు. లే అవుట్స్‌కు నాలుగు రోజుల్లో, బిల్డింగ్ పర్మిషన్స్ రెండు రోజుల్లో అనుమతులు ఇవ్వాలని మంత్రి నారాయణ సూచించారు. సమావేశంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె మనోహర్, సెక్రటరీ ఎ శ్రీకాంత్ రెడ్డి, ఎంహెచ్వో డా డి పృధ్వీచరణ్, సీటీ ప్లానర్ రామ చంద్రరావు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మహిళలు మానవాళికి దిక్సూచి

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో ఆదర్శ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బుర్రా అనురాధ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ...మానవ జీవితంలో మహిళ పాత్ర వెలకట్టలేనిదని, మహిళలు మానవాళికి దిక్సూచి అని తెలియజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ జిల్లా ట్రైనీ ఐపీఎస్ అధికారి సుస్మితా రామనాథన్ మాట్లాడుతూ...నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని, ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించేంతవరకు కృషి పట్టుదలతో పోరాడితే ఖచ్చితంగా విజయం సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ జె రాజేశ్వరి, గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్ సరస్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన అనేక ఆటల పాటల పోటీలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కళాశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థినులు అతిధులతో కలిసి కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలుపుకున్నారు.

స్వయం ఉపాధితో మహిళలు ముందుకు నడవాలి : చప్పిడి

విశాలాంధ్ర - కాకినాడ : స్వయం ఉపాధి మరియు స్వీయ నిర్ణయాల వైపు మహిళలు ముందుకు సాగాలని మహిళలు ఎప్పుడు పూజనీయులైనని అలయన్స్ క్లబ్స్ ఇంట ర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక గాంధీనగర్ ఒంటిమామిడి సెంటర్లో ప్రపంచ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వాతి హెల్పింగ్ హాండ్స్ మరియు హెల్త్ అవేర్ సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జగన్నా ధపురం అడదాడి మూలమ్మను, సరళ కుమారిని, భవాని, సర్వవరంకు చెందిన గృహిణి పద్మావతిని సత్కరించారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుకు సాగుతున్నారు. మహిళలు స్వాలంబనతో స్వయం ఉపాధితో మంచిగా ముందుకు వెళ్ళాలని, తర్ఫీదు పొందిన ప్రతి మహిళకు ఉచితంగా కుట్టుమిషన్ ఇచ్చే దిశగా కృషి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా మండలి అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాగమణి, దుర్గ, అనుష్క, భవాని, పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధన దిశగా పయనించాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: విద్యార్థులు లక్ష్యసాధన దిశగా పయనించాలని దేవరపల్లి బిహెచ్ఎస్ఆర్ అండ్ వివిఎమ్ డిగ్రీ కళాశాల ఆనంద్ ఎడ్యుకేషనల్ విద్యాసంస్థల చైర్పర్సన్ కళాశాల వ్యవస్థాపకులు కరస్పాండెంట్ డి సువర్ణ రాజు అన్నారు. దేవరపల్లిలో డిగ్రీ కళాశాలలో ఫేర్వెల్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు కళాశాల ప్రిన్సిపాల్ బీడీఎన్ కుమార్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేరీ కమల ఎవర్రా సువర్ణ రాజు, కళాశాల ప్రిన్స పాల్ బి డి ఎన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కళాశాల ఏవో డి ఆనంద్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ఎం ప్రియాంక, అధ్యాపకులు ఎస్ వెంకటేష్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర- కొవ్వూరు :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొవ్వూరులోని టివి రామారావు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసి సమావేశంలో కొవ్వూరునియోజకవర్గం జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు మాట్లాడుతూ ఈనెల 14న పిఠాపురం మండలం చిత్రాడాలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వీర మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాయత్రి వెంకటేశ్వరరావు డేగల రాము మహిళ నాయకురాలు నవ్య వీర మహిళలు పాల్గొన్నారు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - గోపాలపురం : మహిళలు అన్ని రంగాలలో తమ ప్రతిభను కనబరిచి చరిత్ర సృష్టించాలని ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ కోరారు. శనివారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎంపీడీవో బి ఎస్ ఎస శ్రీనివాస్ మరియు ఐసిడిఎస్ సిడిపిఓ కె నాగలక్ష్మి, అడిషనల్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని వాదాలకుంట, గోపాలపురం దొండపూడి గ్రామాలకు చెందిన కొడమంచిలి మేరీ సుశీల, చెప్పుల వెంకటరమణ, శ్రీదేవి అంగన్వాడీ టీచర్లకు, వారి సేవలను గుర్తించి దుస్సాలువాలతో, పూదండలతో ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో బిఎస్ఎఫ్ శ్రీనివాస్ జడ్పిటిసి సభ్యురాలు కాకులపాటి లలిత, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ వడ్లమూడి రమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు జేవి రమణ విజయ్ కుమారి పాల్గొన్నారు.

మహిళల హక్కులు, సమానత్వంకు పాటుపడాలి : పూజ

విశాలాంధ్ర - జగ్గంపేట : మహిళల హక్కులు, సమానత్వం, సాధికారత కోసం పాటుపడాలని మండలంలోని రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఎస్ పూజ సూచించారు. జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డి చెన్నారావు ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళా విద్యార్థులు అందరూ చదువుపై శ్రద్ధ పెట్టి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలు సాధించిన విజయాలకు గుర్తింపుగా 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ డిప్యూటీ మేనేజర్ ఎస్ దేవికా రాణి, ప్రొబేషనరీ ఆఫీసర్ పి నవ్య నందన, వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ బాలరాజు, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ పివివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రగతి శీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక షాదీ ఖానా వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సభకు ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) జిల్లా కన్వీనర్ డొక్కులూరి సంగీత అధ్యక్షత వహించగా ఏపీ ఆర్‌సిఐస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడారు. ట్రావెల్స్ బంగ్లా నుంచి పంచాయతీ కార్యాలయం వరకు, మహిళలతో భారీ ప్రదర్శన నిర్వహించారు.

ఆదిత్యలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంపస్ నందు గల ఆదిత్య యూనివర్సిటీ, ఇంజనీరింగ్, ఫార్మసి పాలిటెక్నిక్ మరియు బిజినెస్ మేనేజ్మెంట్ స్కూల్ మరియు ఫోరెన్సిక్ కళాశాల నందు ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ లేనిదే ఏమీ లేదని నేల నింగి తేడా లేకుండా ఎక్కడైనా ఏ రంగంలో అయినా పురుషులకు మిన్నగా మరింత సమర్థవం తంగా తన ప్రతిభను చాటుతూ మహిళలు ముందుకు దూసుకుపోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బందిని దుశ్శాలువా జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డా ఎస్ రమాశ్రీ, రిజిస్ట్రార్ డా జి సురేష్ వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ డా ఏ రమేష్, డా కె రవిశంకర్, డా డి సతీష్ కుమార్, ఎన్‌టివిఎస్ కుమార్, విలాస్ అనిల్ పాల్గొన్నారు.

మహా శాంతి హోమం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం దుద్దుకూరులో శ్రీ సీతారామ స్వామి వారి ఆలయ పునర్ ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శనివారం మహా శాంతి హోమం అధివాసాంగ హోమం పాయసహూము అంగరంగ వైభవంగా జరిగింది . ఉదయం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం అగ్ని ప్రణయనం కుంభార్చనం ఉత్త హోమం జలాధివాసం రత్నన్యాసం దాతున్యాసం యంత్ర బింబస్థాపన మహా శాంతి హోమం ఆదివాసాంగ హోమం పాయసహూము అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు దాతలు మహిళలు దేవరపల్లి దుద్దుకూరు బందపురం లక్ష్మీపురం చెరుకుమిల్లి గౌరీపట్నం , భక్తులు పాల్గొన్నారు.

మహిళల అన్నిరంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - అనపర్తి, పెదపూడి : మహిళలు అన్ని రంగాల్లో మేటిగా నిలబడాలని, మహిళా సాధికారికత కోసం ఆకాంక్షించిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుక నిర్వహించారు. వివిధ రంగాల్లో సేవలందించిన 150 మంది మహిళలను మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వారా కుమారి, కుడిపూడి మాధవి లత, డోకబుర్ర మీనాక్షి, గుత్తుల పుష్ప, వేణు, ఎంపీటీసీలు మచ్చ పాప, కర్రి గీతా సావిత్రి గుత్తుల పావ, గుత్తుల మహాలక్ష్మి, తుమ్మ రాజేశ్వరి, పడాల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించడం ప్రతిఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - రాజానగరం : మహిళలను గౌరవించడం ప్రతిఒక్కరి బాధ్యతనీ గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ వివిఎస్ఎన్.మూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని కానవరం గ్రామంలోని గాయత్రి విద్యాసంస్థల నందు ప్రిన్సిపాల్ దేవి బంగారం అధ్యక్షతన శనివారం జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మూర్తి మాట్లాడుతూ నాటి పురాణ కాలం నుండి నేటి కలికాలం వరకు ప్రతి ఒక్కరి అభివృద్ధిలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని చెప్పారు..దీనిలో భాగంగా గాయత్రి విద్యాసంస్థల్లో పనిచేస్తున్న 64 మహిళా సిబ్బందిని కరస్పాండెంట్ వివిఎస్ఎన్ మూర్తి చేతులు మీదుగా మెమెంటోలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపల్ దేవీ బంగారం, అధ్యాపకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సైకత శిల్పం

విశాలాంధ్ర - అనపర్తి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని రంగంపేటలో ప్రముఖ సైకత శిల్పి దేవిన శ్రీనివాస్ కుమార్తెలు సోహిత, ధన్యత రూపొందించిన సైకత శిల్పం అందరిని ఆలోచింపజేస్తుంది. శనివారం మహిళలను గౌరవించండి అనే నినాదంతో మూడు యూనిట్ల ఇసుకను ఉపయోగించి ఆరు అడుగుల ఎత్తు 12 అడుగుల వెడల్పుతో సైకత శిల్పాన్ని తీర్చిదిద్దారు. అత్యాచారాలు, అసమానతలపై మహిళలు పోరాటం చెయ్యాలనే విధంగా పిడికిలి బిగించి పోరాట సంకేతం చూపిస్తున్నట్లుగా సైకత శిల్పాన్ని తీర్చిదిద్దారు.

మహిళాభివృద్ధితోనే దేశాభివృద్ధి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రాజానగరం : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించడం ద్వారా దేశాభివృద్ధి సాధ్యపడుతుందని నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపిడివో ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రాజానగరం లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు శనివారం జరిగిన మహిళా దినోత్సవ వేడుకలు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఒక మహిళను మనం బలపరిస్తే, ఆమె కుటుంబాన్ని బలప రుస్తుందని, ఒక కుటుంబం బలంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందనే నినాదంతో ఎన్డీఏ కూటమి ముందుకు వెళ్తుందని చెప్పారు. మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం బాగుంటుందని, నేటి సమాజంలో అన్ని రంగాలలో మహిళలకు సమపాళ్లలో ప్రాధాన్యత లభిస్తుందన్నారు. అనంతరం ఈ వేడుకలలో పాల్గొన్న మహిళలందరూ కలిసి బత్తుల వెంకటలక్ష్మీని ఘనంగా సత్కరించారు.దీనిలో భాగంగా మహిళల అభ్యున్నతికై పాటుపడుతూ ప్రతీ మహిళకు ఆదర్శంగా నిలుస్తున్న పలువురిని దుశ్శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందారపు సీతరత్నం, సీడీపీవో టీ.నాగమణి,వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ స్థాయి ఎన్డీఏ కూటమి నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తాళ్లపూడి : మండలం తాడిపూడిలో చోటు చేసుకున్న గోదావరి నది ప్రమాద ఘటనలో మృతి చెందిన ఐదుగురు యువకుల కుటుంబాలకి ప్రభుత్వం నుండి నష్ట పరిహారం గా 5 లక్షల చొప్పున మంజూరైన చెక్ లను అంద చేయటంతో పాటు, ఆ కుటుంబాలను మరే విధంగా ఆదుకోవాలి అన్న ఆలోచన కూడా చేస్తామని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వ రావు పేర్కొన్నారు. ఆయన శనివారం తాడిపూడి విచ్చేసారు. నది లో చనిపోయిన యువకులకు చేపట్టే చివరి కార్యక్రమాన్ని గ్రామస్థులు పార్టీలకు అతీతంగా సంఘీభావం ప్రకటిస్తూ ఒకే చోట ఏర్పాటు చేయటం విశేషం. వైకాపా, జనసేన, టీడీపీ, బిజెపి నాయక ప్రముఖులు హాజరై మృతి చెందిన యువకుల చిత్ర పటాల వద్ద నివాళులు అర్పించారు. కొవ్వూరు ఆర్డీఓ రాణి శుస్మిత, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యే టివి రామారావు, జొన్నల గడ్డ చౌదరి, కంటమని రామకృష్ణ, నామన పరమేష్, నామా కొండబాబు, కాకర్ల సత్యేంద్ర ప్రసాద్, నామా గోపాలం, తోట రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కాగా జనసేన పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజక వర్గ ఇంచార్జి టివి రామారావు ఒక లక్ష యాభై వేల రూపాయలు చెక్ ను భాదిత కుటుంబాలకు అందించారు.

సువర్ణ వేణికి గౌరవ మహిళా పురస్కారం

విశాలాంధ్ర - కడియం : కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయిని డాక్టర్ బూసి సువర్ణ వేణి కి గౌరవ మహిళా పురస్కారం దక్కింది. సహాయ సొసైటీ భీమవరం, కృపానివాస్ సోషల్ సర్వీసెస్ నర్సాపురం వారి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు భీమవరం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవనం లో శుక్రవారం ఘనంగా జరిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగ రాణి, ఏపీ ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ కె కృష్ణ వేణి తదితర ప్రముఖులు చేతులు మీదుగా పురస్కారాన్ని సువర్ణ వేణి అందుకున్నారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యురాలు జిల్లెళ్ల సత్య సుధామ, మైలా బత్తుల జ్యోతి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - కడియం : మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తూ, తమ ఉనికిని, ప్రతిభను చాటుకోవడంతో పాటు వివిధ రంగాలను శాసిస్తున్నారని కడియం ఎంపిడిఓ కె. రమేష్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా సర్పంచ్ లు, ఎంపిటిసి లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశాలు, అంగన్వాడీలు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, సీఐ అల్లు వెంకటేశ్వరరావు, పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ జెస్సి సుప్రియ, ఎంఈఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రాజశేఖర్‌కు పీఆర్టీయూ సన్మానం

విశాలాంధ్ర - కరప : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అఖండ విజయం సాధించిన కూటమి అభ్యర్థి ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్‌కు ఉపాధ్యాయుల యూనియన్ పిఆర్టియు ఆధ్వర్యంలో ఘనంగా పౌర సన్మానాన్ని ఏర్పాటు చేసి పేరా బత్తుల రాజశేఖర్‌ను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు వాకాడ వెంకటరమణ, తిలక్ బాబు, ముని ప్రసాద్, తోటకూర సాయి, రామకృష్ణా, నరాల కృష్ణకుమార్, జయరాజు పాల్గొన్నారు. మహిళలు శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని, లేను సత్కరించారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర - నిడదవోలు : అవకాశాలను అందుపుచ్చుకొని అన్ని రంగాల్లోనూ మహిళలు పురోగతి సాధించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమని మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు తిరుమల భాగ్యలక్ష్మి దుర్గారావు అన్నారు. మండలం సమిశ్ర గూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జడ్పిటిసి కొయ్య సూరిబాబు మాట్లాడుతూ అమ్మగా,కూతురుగా, అత్తగా,కోడలుగా జీవితకాలంలో మహిళలు పలు పాత్రలను పోషిస్తారని అవి ఆదర్శ సమాజ స్థాపనకు ఎంతో దోహదమవుతాయి అన్నారు. అనంతరం మహిళా సర్పంచులను, డ్వాక్రా మహిళలను ఎంపీటీసీలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఐసిడిఎస్ నలిని , లక్ష్మి, ఎంపీడీవో ఆఫీస్ ఏవో జగన్నాథ రావు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరకు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దేవరపల్లి :పేద బడుగు బలహీన వర్గాలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని దానిని సద్వినియోగంటా చేసుకోవాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు దేవరపల్లిలో శనివారం నాడు తెలుగుదేశం నాయకుడు గన్నమని హరికృష్ణ స్వగృహం వద్ద సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులు అందజేశారు అనంతమా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ గత 8 నెలల నుండి గోపాలపురం నియోజకవర్గంలో మూడు కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను చేసామని తెలిపారు ఇదేవిధంగా శనివారం నాడు గోపాలపురం నియోజకవర్గంలో 29 పంచాయతీలకు సంబంధించి 94 మంది లబ్దిదారులకు రూ. 1,1,18,474లు అందజేసినట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత పటిష్టపరిచి గ్రామాల అభివృద్ధికి నిధులు అందజేస్తున్నారని మద్దిపాటి వెంకట్ రాజు తెలిపారు. రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సహకారంతో గోపాలపురం నియోజకవర్గంలో బిటి రోడ్లు కమ్యూనిటీ హాల్లో నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంద్రు అనిల్, టీడీసీ గన్నమని హరికృష్ణఉప్పులూరి రామారావు, బిక్కిన నాగరాజు, పెనుమత్స సుబ్బరాజు, ముళ్ళపూడి దొరాజి , జనసేన బీజేపీ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు

వెలుగు యానిమేటర్లకు ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : కొత్తపల్లి మండలం వెలుగు శాఖ కార్యాలయంలో యానిమేటర్లగా విధులు నిర్వహిస్తున్న సాక నిర్మల, పి అనుషలు ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యారు. శనివారం కాకినాడలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ చేతులు మీదగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. సిబ్బందికి అవార్డులు రావడం పట్ల వెలుగు శాఖ ఏపీఎం తవుడు, తోటి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

రాజీకేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం

విశాలాంధ్ర - ఆలమూరు : రాజీకాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారమని ఆలమూరు జూనియర్ సివిల్ కోర్ట్ ఇంచార్జ్ న్యాయధికారి వి నాగేశ్వరరావు నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఆలమూరు జూనియర్‌సివిల్ కోర్టులో ఇంచార్జ్ న్యాయధికారి నాగేశ్వరరావు నాయక్ అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. వివిధ కేసులు రాజీ చేసుకునేందుకు కక్షిదారులు పెద్ద ఎత్తున ముందుకు వచ్చారు. ఆయన మాట్లాడుతూ కక్షిదారులు ఎంతో కాలంగా పెండింగులో ఉన్న కేసులను పరిష్కరించుకుని సుహృద్భావ వాతావరణంలో జీవించాలని ఆకాంక్షించారు. రాజీ మార్గమే రాజమార్గం అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

మహిళలకు పెద్ద పీట :వరలక్ష్మి

విశాలాంధ్ర - పిఠాపురం : జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ మహిళలకు పెద్ద పీట వేసారని వరలక్ష్మి హాస్పిటల్ అధినేత, జనసేన వీర మహిళ డాక్టర్ సిహెచ్ వరలక్ష్మి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరలక్ష్మి హాస్పిటల్ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయనకు డాక్టర్ వరలక్ష్మి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. తొలుత మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ చల్లా లక్ష్మీ మాట్లాడుతూ మహిళలకు ప్రాధాన్యత రాజకీయంగా కల్పించిన వ్యక్తి జనసేన పార్టీ అధ్యక్షుడు, పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, న్యాయవాది ఆర్వి రమణారావు, నాయకులు చెల్లుబోయిన సతీష్ పాల్గొన్నారు.

సమాజ ప్రగతికి మహిళలు దిక్సూచి

విశాలాంధ్ర ఏలూరు: సమాజ ప్రగతికి మహిళలే దిక్సూచి అని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు నగర అధ్యక్షులు కొండేటి బేబి పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక 1వ డివిజన్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు నగర సమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిర అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండేటి బేబి మాట్లాడుతూ దశాబ్ద కాలం మహిళలు సాధించిన విజయాలు, హక్కులు, సమానత్వం, సాధికారత లక్ష్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. విద్య ఒకటే అభివృద్ధికి రాజ మార్గం అని గ్రహించి ప్రతి ఒక్కరూ విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అడ్డగర్ల లక్ష్మి ఇందిర మాట్లాడుతూ సమాజం అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం అన్నారు. ఆడపిల్లలు జాతికి సంపద అని,మగ,లింగ నిష్పత్తిని కాపాడుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పురుషులతో మహిళలు పోటీ పడుతున్నారని మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. రానున్న కాలంలో మహిళలు చురుకైన పాత్ర వహించి సమాజాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, కాటూరి ప్రభావతి, కొల్లూరు సుధారాణి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర సహాయ కార్యదర్శి ఉప్పులూరి లక్ష్మి, ఉప్పులూరి భవాని,ఏరియా సమితి సభ్యులు సోమిశెట్టి నాగలక్ష్మి, జానకి, శారద, పలువురు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేరుకుపోయిన చెత్త తొలగింపు

విశాలాంధ్ర – యానాం : యానాంలో గత పది రోజులుగా పారిశుధ్య నిర్వహణ కార్యక్రమం నిలిచిపోగా యానాంలో ఎక్కడికి అక్కడ చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ ఉన్నాయి. శనివారం యానాం ఓల్డ్ ఏజ్ హోమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు సారధ్యంలో యానాంలో పేరుకుపోయిన చెత్తనంతటిని శుభ్రంచేసిన యానం ఓల్డ్ ఏజ్ హోమ్ సిబ్బంది. ఈ కార్యక్రమానికి సుమారు 100 మంది సిబ్బందిని 20 ట్రాక్టర్లను ఉపయోగించారు. శనివారం యానాం పరిసర ప్రాంతాలు అన్నింటిని శుభ్రం చేయడంతో యానం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

చెత్తను తరలించేందుకు చర్యలు : మంత్రి నారాయణ

విశాలాంధ్ర - అనపర్తి, పెదపూడి : రాజమహేంద్రవరం,కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌లతో పాటు చుట్టుపక్కల మున్సిపాలిటీల చెత్తను కొత్తగా ఏర్పాటు చేసే ప్లాంట్‌కు తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా పి నారాయణ తెలిపారు. శనివారం అనపర్తి నియోజక వర్గంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా మున్సిపాలిటీల నుంచి వచ్చే చెత్త నుంచి ఆదాయం సమకూర్చే క్రమములో విద్యుత్‌ను తయారు చేసే ప్లాంట్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రదేశం గుర్తించడానికి అనపర్తి నియోజకవర్గంలోని బలభద్రపురం, కాపవరం గ్రామాల్లో స్థలాలను పరిశీలించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన సందర్భంలో ప్లాంట్ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు పై అధికారులను వివరాలు అడిగి తెలుసు కోవడం జరిగిందన్నారు. ప్లాంట్ ఏర్పాటు చేసే క్రమంలో చుట్టుపక్కల మున్సిపాలిటీలకు అనుకూలంగా ఉండేలా స్థలాన్ని అన్వేషిస్తున్నట్లు, అందుకు మున్సిపల్ శాఖ ద్వారా ఉత్తర్వులను జారీ చేశామన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసే ప్లాంట్‌లో 20 మున్సిపాలిటీల నుంచీ ససేకరించిన వ్యర్థాల నుంచి సంపద సృష్టి, విద్యుత్ ఉత్పత్తి చెయ్యడం జరుగుతుందని మంత్రి నారాయణ తెలిపారు.

జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ఏర్పాట్లు : నాదెండ్ల

విశాలాంధ్ర – కాకినాడ : జనసేన పార్టీ ఆవిర్భావ సభకు కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం చిత్రాడ గ్రామంలో 12వ ఆవిర్భావ సభ నభూతో నా భవిష్యత్తు అన్న రీతిగా ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ శనివారం కాకినాడ సిటీలో కుళాయి చెరువు ప్రాంగణంలో ఉన్న గోదావరి కలక్షేత్రంలో ఆవిర్భావ సభకు వచ్చే వారికి ఏ విధమైన ఇబ్బందులు రాకుండా చూసుకునేందుకు వివిధ కమిటీలను ఏర్పాటు చేశారు. ఆ కమిటీలకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేసేందుకు కంట్రోల్ రూమ్‌ను మనోహర్ ప్రారంభించారు. ఆవిర్భావ సభకు వచ్చే ఇరు రాష్ట్రాలు, ఆంధ్రప్రదేశ్‌లో వివిధ జిల్లాల నుంచి వచ్చే జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు వారెవ్వరికీ ఏ విధమైన ఇబ్బందులు కలవకుండా చూసేందుకు ఎప్పటికప్పుడు ఈ కంట్రోల్ నుంచి తమ అధినాయకుడు పవన్ కళ్యాణ్‌తో సహా అందరూ పర్యవేక్షిస్తారని మనోహర్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలందరూ ఇప్పుడిప్పుడే రాక్షసపాల నుంచి ఊపిరి పీల్చుకుంటున్నారని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక పథకాలు ద్వారా ప్రజలకు మంచి చేసేందుకు తమ ప్రయత్నిస్తుంటే జగన్మోహన్ రెడ్డి అండ్ కో మాత్రం తమ చిన్నాన్నను చంపిన వారిని సాక్ష్యలను ఒకొక్కరిణి అంత మొందెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ఈ ఆవిర్భావ సభ జరిగిన 12 సంవత్సరాల కాలంలో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుని తగిన సముచిత న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, శాసనసభ్యులు పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణ, నిమ్మల జయ కృష్ణ, లోకం మాధవి, కొత్తపల్లి సుబ్బారాయుడు, పంచమట్ల ధర్మరాజు, సుందరపు విజయ్ కుమార్, సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్, ఎమ్మెల్సీ హరిప్రసాద్, కొడ చెర్మన్ తుమ్మల బాబు, తదితరు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా హక్కుల కోసం ఉద్యమించాలి : యామిని

విశాలాంధ్ర -కామవరపుకోట: మహిళా హక్కుల సాధన కోసం మహిళలంతా ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో స్థానిక సర్పంచ్ అనూష భాగ్యరాజ్ అధ్యక్షతన మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మన్నవ యామిని మాట్లాడుతూ స్త్రీ జాతి పట్ల తరతరాలుగా వస్తున్న మనువాద సాంప్రదాయాన్ని మంటల్లో దగ్ధం చేసి, ఆధునిక ప్రపంచంలో మహిళా హక్కుల సాధనకు ప్రతి మహిళ నడుంబిగించి హక్కుల సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళ బాల్యంలో తండ్రి సంరక్షణలోనూ యవ్వనంలో భర్త సంరక్షణలోనూ వృధాప్యంలో కుమారుల సంరక్షణలోనూ ఉండాల్సిన దుస్థితి నుండి మహిళలంతా బయటకు రావాలన్నారు. ఆర్థికంగా మహిళ అన్నింటిలోనూ భర్తపై ఆధారపడి జీవించడం సరి కాదని,నేడు సమాజంలో ఆటో డ్రైవర్ నుండి పైలెట్ వరకు మహిళలు ఉన్నత స్థానాలను కైవసం చేసుకున్నారని తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కావాలని సుదీర్ఘకాలం ఆందోళన చేసినా ప్రభుత్వాలు చెవిటివాడు ముందు శంఖం వదిన విధంగా వ్యవహరించారని స్థానిక సంస్థల్లో సగభాగం రిజర్వేషన్లు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారని అది ప్రభుత్వం దయాదాక్షిణ్యాల మీద వచ్చింది కాదని మహిళా హక్కుల పోరాట ఫలితమే అన్నారు. చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు సాధించుకోవడం కోసం ప్రతి మహిళ కొంగు బిగించి ఉద్యమంలో భాగస్వాములై పార్లమెంటు శాసనసభల్లో కూడా 33 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి పోరాటాలు చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ మహిళలు తమ న్యాయమైన హక్కుల కోసం నిర్వహించే ఉద్యమానికి సిపిఐ అన్ని విధాల తోడ్పాటు ఇస్తుందని హామీ ఇచ్చారు. బి.కె.యం.యు.జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఆహార పంటల్లో భాగస్వాములై ఉత్పత్తి సాధనలో మహిళ వ్యవ సాయ కూలీలు భాగస్వాములై రైతులకు వెన్నుదన్నుగా నిలిచేది మహిళలేనన్నారు.ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు మాట్లాడుతూ పరిశ్రమల్లో, ఉపాధి హామీ పనులను మహిళలే అగ్రభాగాన నిలిచారన్నారు. ముందుగా ఏఐటియుసి చింతలపూడి ఏరియా గౌరవ అధ్యక్షుడు టీవీఎస్ రాజు సమావేశం ప్రాధాన్యతను వివరిస్తూ వ్యక్తులను వేదిక పైకి ఆహ్వానించగా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుద్దేటి సత్యనారాయణ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను శాలువాలతో పూలమాలలతో సత్కరించారు. మహిళా సమాఖ్య నాయకులు బి. సరస్వతి,టి.రాములమ్మ, అభ్యుదయ భత్రాజుల సంక్షేమ సంఘం మహిళా నేతలు కలిదిండి రమాదేవి, కోటిగంటి లక్ష్మి, తాడిగడప కలిదిండి చంద్రావతి, తదితర మహిళలు పాల్గొన్నారు.

పోలీసుల సేవలు అభినందనీయం : మంత్రి

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా రక్షణకు రాత్రింబవళ్లు పనిచేసే పోలీస్ సేవలు అభినందనీయమని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్‌లో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ కృషితో మహిళా పోలీస్ డార్మెటరీ నిర్మాణం కొరకు ఎంపీ ల్యాండ్ నిధుల నుంచి కేటాయించిన రూ. 64.80 లక్షలతో నిర్మించనున్న మహిళా పోలీస్ డార్మెటరీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా పోలీస్ డార్మెటరీ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మహిళల బ్యారెక్స్ నిర్మాణం కోసం తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే 24/7 ప్రజా రక్షణ కోసం శ్రమిస్తున్న పోలీసులకు తన వంతు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ భవన నిర్మాణానికి ఎంపీ ల్యాండ్ నుంచి 64 లక్షల 80 వేలు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ కెపిఎస్.కిషోర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ డార్మెటరీ నిర్మాణానికి నిధులు కేటాయించిన ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ కు మహిళా పోలీసు సిబ్బంది, హోంగార్డులు తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు, ఆర్టిసి రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, ఏలూరు రేంజ్ ఐజి జివిజి.అశోక్ కుమార్, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి, అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, డిఎస్పీ శ్రావణ్ కుమార్, ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, ఆర్ఐ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర – కాకినాడ : కాకినాడ జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వ్యాసరచన, వక్తృత్వము, చిత్రలేఖనము మొదలగు పోటీలలో గెలుపొందిన బాలికలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. బహుమతి ప్రధానం అనంతరం విద్యార్థినిలను, బాగా చదువుకుని, ఉన్నత స్థితికి వచ్చి, కుటుంబ సభ్యుల తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థినులు వారికి ఉన్న అనుమానాలను ఎస్పీతో చెప్పి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ పి రామచంద్రరావు, మహిళా రక్షక్ టీం సభ్యులు ఉన్నారు.